క్లుప్తంగా

పార్వతీశ్వరాలయంలో అన్నదానం


భక్తులకు వడ్డన చేస్తున్న గోవింద్

సీతంపేట: స్థానిక గణేష్‌నగర్‌లో పార్వతీశ్వరాలయం 33వ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ఆలయం వద్ద మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు సారిపిల్లి గోవింద్ ముఖ్య అతిథిగా హాజరై అన్నసంతర్పణ ప్రారంభించారు. పరిసర ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నమ్మి పద్మా వెంకట్, ప్రధాన అర్చకులు శివాజీ శర్మ, ఇప్పిలి అప్పలనాయుడు, వి.టి.నాయుడు, బాలకృష్ణారెడ్డి, మహేష్, గంగిరెడ్డి, అమ్మన్ నాయుడు, సతీష్, బాలమురుగన్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పార్కింగ్ పనులు ప్రారంభం


ప్రభుత్వ స్థలాన్ని చదును చేస్తున్న దృశ్యం

సీతమ్మధార: ప్రభుత్వ ఖాళీ స్థలాలను పార్కింగ్‌కు ఉపయోగించనున్నట్టు జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం జీవీఎంసీ అధికారులు కార్యచర్యణ మొదలుపెట్టారు. 24వ వార్డులో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఏర్పాటు చేసిన బడ్డీలను తొలగించారు. పార్కింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. సత్యం జంక్షన్ నుంచి నక్కవానిపాలెం , రైతుబజారు వరకు అక్రమంగా ఏర్పాటు చేసిన బడ్డీలను, కట్టడాలను తొలగిస్తున్నట్టు అధికారులు తెలిపారు.

సినీ సంగీత విభావరి నేడు

సీతంపేట: ఇటీవల మృతిచెందిన సినీ దిగ్గజాలు కె.విశ్వనాథ్, వాణీ జయరామ్‌లకు స్వర నివాళిగా గురువారం సంగీత సాహిత్య సమలంకృతే శీర్షికన సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టు ఆత్రేయ స్మారక కళా పీఠం ప్రధాన కార్యదర్శి గంటి మురళి తెలిపారు. గురువారం సాయంత్రం 6 గంటలకు ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో కె.విశ్వనాథ్, వాణీ జయరామ్‌ల పాటలతో గాయనీ గాయకులు అలరిస్తారన్నారు. గాయనీ గాయకులు కె.రాజేంద్ర ప్రసాద్, రమేష్‌కుమార్ పట్నాయక్, శంబర జోగారావు, వి.కె.రాజు, పి.ఎల్.నాయుడు, సౌజన్య, శైలజ, కల్యాణి, దీప్తి, శృతి, శ్రీవిద్య విశ్వనాథ్, వాణీజయరామ్‌ల హిట్ సాంగ్స్ ఆలపిస్తారని తెలిపారు. ప్రవేశం ఉచితమని సంగీత, సాహిత్య ప్రియులు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు.

27న శ్రీకృష్ణ మందిరం వార్షికోత్సవం

కంచరపాలెం: గొల్లకంచరపాలెంలోని శ్రీకృష్ణ మందిర ఆలయ వార్షికోత్సవాన్ని ఈ నెల 27న నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. తెల్లవారు జామున 5గంటలకు ఉత్తర ద్వారా భక్తులకు దర్శనం కల్పించనున్నట్లు చెప్పారు. ఉదయం 7గంటల నుంచి నుంచి పది గంటల వరకు స్వామివారికి విశేష పూజలను దాతలు, వారి కుటుంబసభ్యులతో కలిసి నిర్వహిస్తామని చెప్పారు. మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహినున్నామన్నారు.

వ్యక్తి అదృశ్యం


బొజ్జ ప్రసాద్ (ఫైల్)

మర్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి అదృశ్యమైన ఘటన గురువారం చోటు చేసుకుంది. కప్పరాడ సమీపంలో రాంజీ ఎస్టేట్‌కు చెందిన బొజ్జ ప్రసాద్ (40) ఈ నెల 20 మధ్యాహ్నం నుంచి కనిపించడం లేదని అతని సోదరుడు బొజ్జ వెంకట రమేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రసాద్‌కు ఊర్వశి కూడలి వద్ద ఆటో మొబైల్ షాపు ఉంది. రోజూ మాదిరిగానే ఉదయాన్నే షాపునకు వెళ్లాడు. మధ్యాహ్నం ప్రసాద్ తండ్రి భోజనం ఇవ్వడానికి షాపు దగ్గరకు వెళితే షాపు మూసి ఉంది. అప్పటి నుంచి ప్రసాద్ కనిపించడం లేదు. దీంతో ప్రసాద్ సోదరుడు రమేష్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

వైద్య సేవలు భేష్

- డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంపై రోగుల హర్షం
- మెరుగైన వైద్యం.. మౌలిక సదుపాయాల కల్పన


ఆస్పత్రిలో రోగులు


సేవలు అందిస్తున్న యూపీహెచ్‌సీ కేంద్రం సిబ్బంది


53వ వార్డు శివనగర్‌లో వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రం

మర్రిపాలెం: జీవీఎంసీ 53వ వార్డు శివనగర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సేవలు, ఓపీ సేవలు భేష్‌గ్గా ఉన్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఓపీ సేవలకు రోగుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. రోజుకు దాదాపు 100 మందికి పైగా రోగులు వస్తున్నారు. వైద్యులు అందుబాటులో ఉండడంతో పాటు..మెరుగైన వైద్య సేవలందిస్తుండడంతో రోగులు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లకుండా డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రానికి వస్తున్నారు. ప్రతిరోజూ వైద్యాధికారిణి (మెడికల్ ఆఫీసర్) అందుబాటులో ఉంటున్నారు. పలు రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించి నిపుణులైన డాక్టర్లు అందుబాటులో ఉండడం విశేషం. సాధార్ణణ ఓపీ ఉన్నప్పుడు కనీసం100 మంది ఉంటారు, ప్రత్యేక నిపుణులు సోమవారం గైనాకాలజీ, డెర్మటాలజీ, బుధవారం పల్మనాలజిస్ట్, గురువారం పిడియాట్రిక్, శుక్రవారం ఎముకల డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారు. ఆయా రోజుల్లో 120 మందిపైబడి రోగులు వస్తారు. ఆరోగ్య పరీక్షలు కూడా ఇక్కడే నిర్వహిస్తున్నారు. మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నారు. శివనగర్ ప్రాంతం ప్రజలే కాకుండా మర్రిపాలెం, శాంతినగర్, ఎన్‌ఏడీ నుంచి కూడా ప్రజలు వచ్చి ఇక్కడ వైద్యం పొందుతున్నారు. కేంద్రానికి వచ్చిన రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆస్పత్రి సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ ఆరోగ్య కేంద్రంలో సేవలు అందుబాటులో ఉంటున్నాయి.

రోజుకు వందమందికి పైగా..



రోజుకు 100 నుంచి 120 మంది వరకు రోగులు ఈ కేంద్రాన్ని వినియోగించుకుంటున్నారు. సాధారణ పరీక్షలు అన్నీ ఇక్కడే నిర్వహిస్తాం. ఎమెర్జెన్సీ అయితే కేజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నాం. మందులు కూడా ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. రోగులకు మెరుగైన వైద్యంతో పాటు మౌలిక వసతులు కల్పిస్తున్నాం.

–డాక్టర్.ఏంజిలీనా, మెడికల్ ఆఫీసర్,శివనగర్, యూపీహెచ్‌సీ

వైద్య సేవలు బాగున్నాయి

డాక్టర్ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు బాగున్నాయి. వైద్యులు, సిబ్బంది చిరునవ్వుతో వైద్యం అందిస్తున్నారు. మౌలిక వసతులు బాగున్నాయి. రోగులకు ఇబ్బందులు లేకుండా వైద్యం అందిస్తున్నారు. తరచూ షుగర్ చూపించు కొనేందుకు వస్తుంటాను.

–ఎం.రుక్సానా బేగం, రోగి, మసీదు స్ట్రీట్, మర్రిపాలెం

సుధాకర్‌కు మద్దతుగా తరలిన నేతలు


ర్యాలీగా వెళ్తున్న నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు, పార్టీ శ్రేణులు

సతమ్మధార/తాటిచెట్లపాలెం : ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరువున పోటీ చేస్తున్న సీతం రాజు సుధాకర్ బుధవారం నామినేషన్ సందర్భంగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, నెడ్‌క్యాప్ చైర్మన్ కేకే రాజు ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. సత్యం జంక్షన్ నుంచి సంపత్ వినాయగర్ గుడి వరకు వెళ్లి అక్కడ స్వామి వారికి దర్శించుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు కంపా హనూక్, అల్లు శంకరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, బర్కత్ ఆలీ, కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మా రెడ్డి, ఆళ్ల లీలావతి, పి.ఉషశ్రీ, కె.కామేశ్వరి, రెయ్యి వెంకటరమణ, చల్లా రజనీ, వి.ప్రసాద్, శశికళ, కో అప్షన్ సభ్యులు సేనాపతి అప్పా రావు, వార్డు అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, జి.వి. రమణి, బులుసు జగదీష్, పోతు సత్యనారాయణ, గుజ్జు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ 42,45వ వార్డుల నుంచి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. వార్డు కార్పొరేటర్లు ఆళ్ల లీలావతి, కంపా హనోకుల ఆధ్వర్యంలో రైల్వే న్యూకాలనీ వినాయక ఆలయం నుంచి ర్యాలీగా కలెక్టరేట్‌కు చేరుకున్నారు.

ముగిసిన దుర్గాదేవి వార్షికోత్సవాలు

తాటిచెట్లపాలెం: జీవీఎంసీ 45వ వార్డు పరిధి సత్యసాయినగర్‌లో సత్యసాయి సంక్షేమ, సాంస్కృతిక సేవా సంఘం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9వ తేదీన ప్రారంభమైన విజయదుర్గాదేవి ఆలయ 17వ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. దీనిలో భాగంగా తోలేళ్లు, అమ్మవారికి పూజలు, అమృతాభిషేకాలు, ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు కారుకొండ రాజు యాదవ్ మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవాలు ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం తెల్లవారుజాము నుంచి కుంకుమపూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పరసలో స్థానికులు వివిధ వస్తువులు కొనుగోలు చేయడంతో ఈ ప్రాంతంలో సందడిగా మారింది. సాము గరిడి, తప్పెటగుళ్లు, పులివేషాలతో, కలశాలు, ఘటాలను ఊరేగించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. సంఘ సభ్యులు రవిశంకర్, వాసుపల్లి ఎల్లాజీ, తిప్పాన ఆదినారాయణ, మడక పైడిబాబు, కారుకొండ కనకరాజు, కొసిరెడ్డి సూరిబాబు, ఉల్లాస రమణ, కొలిమాలి ముసలినాయుడు, వాసుపల్లి వెంకటేశ్వర్రావు, గున్నాబత్తుల శ్రీనివాస్ అధిక సంఖ్యలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు


సీతమ్మధార రైతుబజారులో ఆర్గానిక్ స్టాల్‌లో కందిపప్పు పరిశీలిస్తున్న యాసిన్

సీతమ్మధార : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ శాఖ అధికారి షేక్ యాసిన్ హెచ్చరించారు. బుధవారం సీతమ్మధార రైతుబజారును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా బజారులో ఏర్పాటు చేసిన ఆర్గానిక్ స్టాల్‌ను పరిశీలించారు. ధరల పట్టిక ఏర్పాటు చేయాలని సూచించారు. రైతు బజారు శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రైతుల స్టాల్స్ వద్దకు వెళ్లి ఐడీ కార్డులు పరిశీలించారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. విధి నిర్వహణలో అలసత్వం వహించిన ఎస్టేట్ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాసిన్ మాట్లాడుతూ రైతుబజారులో ఎటువంటి అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టాల్స్ డ్రా తీసినప్పుడు తేడా లేకుండా చూడాలన్నారు. ప్రతి పదిరోజులకొకసారి స్టాల్స్ డ్రా తీయాలన్నారు. స్టాల్స్‌లో ఎవరైనా బినామీలుంటే సహించేది లేదన్నారు. దీనికి పూర్తిగా ఎస్టేట్ ఆఫీసర్లే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టేట్ అధికారి కొండబాబు, సహాయకుడు సతీష్ పాల్గొన్నారు.

అతి పెద్ద క్యాబేజీ


రైతు పండించిన క్యాబేజీ

సీతమ్మధార : సీతమ్మధార రైతుబజారులో 3.5 కిలోలు క్యాబేజీ వినియోగదారులకు ఆకట్టుకుంది. కె. సంతపాలెంకు చెందిన బి.సన్యాసమ్మ అనే మహిళా రైతు పండించి క్యాబేజీ రైతు బజారుకు బుధవారం విక్రయించేందుకు తీసుకొచ్చింది. దీనిని ఎస్టేట్ ఆఫీసర్ కార్యాలయంలో ఉంచారు.

అలరించిన స్వరార్చన


పాట పాడుతున్న గాయకుడు

సీతంపేట: స్వరార్చన, యునైటెడ్ సింగర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పౌరగ్రంథాలయంలో ఇటీవల పరమపదించిన సినీ దిగ్గజాలు కృష్ణ, కృష్ణంరాజు, జమున, కె.విశ్వనాథ్, వాణీ జయరామ్‌లకు స్వరార్చనతో నివాళులు అర్పించారు. గాయనీ గాయకులు భూపతిరావు, ఎన్.రాజేశ్వరి, బాబ్జి, భాగ్యలక్ష్మి, కృషరాజు, కల్యాణి, వెంకట్, సాత్విక సినీ దిగ్గజాల హిట్ సాంగ్స్ పాడి అలరించారు. వీరికి కీ బోర్డుపై సోమేష్, తబలాపై చలం, ఫాడ్స్‌పై బాబ్జి చక్కని సంగీతం అందజేశారు. ముందుగా సంఘం గౌరవాధ్యక్షులు కొణతాల రాజు, ఘంటశాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకులు చెన్నా తిరుమలరావు, స్వర మాధుర్యం అధ్యక్షులు ఎం.వి.ఆర్.నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కళా సంస్థల ప్రతినిధులు పుండరీ కుమార్, మెలోడి సత్యనారాయణ, ఫణి భూషణ్ పాల్గొన్నారు.

టీబీపై అవగాహన ర్యాలీ


ర్యాలీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

కంచరపాలెం: జీవీఎంసీ 47వ వార్డు కంచరపాలెం పరిధి కప్పరాడ వైఎస్సార్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం టీబీ వారోత్సవాల అవగాహన ర్యాలీని డాక్టర్ సనపల రాజేంద్ర ప్రారంభించారు. క్షయ వ్యాధి నివారణకు ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జైప్రకాష్‌నగర్, మధుసూదన్‌నగర్, రాంజీ ఎస్టేట్, కప్పరాడ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది ప్లకార్డులతో ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌టీఎస్, ఎస్‌టీఎల్‌ఎస్, ఎల్‌టీ, ఆశావర్కర్లు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బొడ్డేపల్లికి ఘన నివాళి


నివాళులర్పిస్తున్న రమణీకుమారి తదితరులు

మర్రిపాలెం: మాజీ పార్లమెంట్ సభ్యుడు బొడ్డేపల్లి రాజగోపాలరావు 31వ వర్ధంతిని మాధవధార వుడా కాలనీలో ఘనంగా నిర్వహించారు. బొడ్డేపల్లి చిత్ర పటానికి వైఎస్సార్‌సీపీ నేత పేడాడ రమణి కుమారి, పైడి ప్రతాప్, సనపల సురేష్‌తోపాటు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

వైవిధ్యభరితంగా కథా కచేరి


మాట్లాడుతున్న రచయిత భాగవతుల సత్యనారాయణ

సీతంపేట : సహృదయ సాహితి ఆధ్వర్యంలో ప్రిజమ్ కళాశాలలో బుధవారం జరిగిన కథా కచేరి వైవిధ్యమైన అంశాలతో అందరినీ అలరించింది. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ రచయిత భాగవతుల సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ కథకులు తమ కథలు వినిపించడానికి అవకాశం కల్పించిన సహృదయ సాహితికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కథా కచేరి ఎందరో రచయితలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. సభాధ్యక్షుడు శేఖరమంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ రచయితలు తమ కథల ద్వారా మానవాళికి మమత, మానవత్వపు పరిమళం, మానవీయ విలువలు చాటి చెప్పాలన్నారు. రచయిత కె.జి.వేణు తన కథా విశ్లేషణలో ప్రముఖ రచయిత ద్విభాష్యం రాజేశ్వరరావు రచించిన అద్భుతమైన కథ 'శిల' గురించి చక్కగా వివరించారు. అనంతరం కె.వి.ఎస్.మూర్తి మనో సంకల్పం కథను, పి. ఫ్రాన్సిస్ గొడుగు కథను, భాగవతుల సత్యనారాయణమూర్తి కరువులో అధిక మాసం కథను, పి.ఎల్.వి.ప్రసాద్, అయ్యల సోమయాజుల ప్రసాద్, టి.పి.ఎస్.ఆచార్యులు, చిన సూర్య నారాయణ, కొత్తూరి రమణ తదితరులు ఆసక్తికరమైన కథలు వినిపించారు.

విశాఖ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడిగా శివరామకృష్ణ

బీచ్ రోడ్డు: విశాఖ కో–ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షుడిగా శివరామకృష్ణ ఎన్నికయ్యారు. బుధవారం సిరిపురంలోని ఓ హోటల్‌లో సొసైటీ నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, కోశాధికారిగా వరప్రసాద్, డైరెక్టర్లుగా మరడ పోలిరెడ్డి, అనీల్‌కుమార్, కృష్ణ, అప్పలరాజు, మహేశ్వరరావు, ఈశ్వరరావును ఎన్నుకున్నారు.

నగర సుందరీకరణ పనుల పరిశీలన


ఎన్‌ఏడీ జంక్షన్‌లో పనులు పరిశీలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు

గోపాలపట్నం : వచ్చే నెలలో జీ–20 సదస్సు జరగనున్న నేపథ్యంలో జాతీయ రహదారిలో జరుగుతున్న సుందరీకరణ పనులను జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు బుధవారం పరిశీలించారు. ఎయిర్ పోర్టు జంక్షన్ నుంచి గ్రీన్ బెల్ట్ వరకు పరిస్థితి ఇంకా మెరుగుపడాలని, పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫుట్‌పాత్‌లకు రంగులు వేసే పనులు త్వరతగతిన చేయాలని ఆదేశించారు. గ్రీన్ బెల్టు ఫెన్సింగ్ బాగు చేయాలని, వృథాగా ఉన్న కేబుల్ తీగలు తొలగించాలన్నారు. చాలా చోట్ల నిరుపయోగంగా ఉన్న సైన్ బోర్డులు తొలగించాలని సూచించారు. గ్రీన్ బెల్టులో వ్యర్థాలు ఉండడాన్ని గమనించి వాటిని తొలగించాలని సూచించారు. విమాననగర్ జంక్షన్ వద్ద నిరుపయోగంగా ఉన్న బస్ స్టాపులను ఆధునికీకరించాలని ఆదేశించారు. అలాగే వంటిల్లు సమీపంలో ఉన్న పాత బస్‌స్టాపులను పూర్తిగా తొలగించి ఆ స్థానంలో టాయ్‌లెట్లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ పనులు సత్వరం పూర్తి చేయాలని సూచించారు. ఆయనతో పాటు ఏడీసీ సన్యాసిరావు, సీసీపీ సురేష్, డీడీహెచ్ దామోదర్, ఎస్‌ఈలు రామ్మోహన్, వేణుగోపాలరావు, డీసీపీ రత్నకుమార్, జోన్-5 జెడ్సీ కృష్ణ, జోన్-8 జెడ్సీ మల్లయ్య నాయుడు, ఏసీపీ రమణమూర్తి, ఈఈ సంతోషి కుమారి, జోన్–5 ఏఎంహెచ్‌వో రాజేష్ పాల్గొన్నారు.

మాతృభాషతోనే వికాసం

కంచరపాలెం: మాతృభాషతోనే మానవ మనుగడ, వికాసం సాధ్యమని నేవీ చిల్డ్రన్ స్కూల్ హిందీ ఉపాధ్యాయిని డాక్టర్ నిర్మల, సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ అన్నారు. 41వ వార్డు జ్ఞానాపురం పరిధి సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో బుధవారం మాతృభాషా వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో హిందీ విభాగాధిపతి డాక్టర్ పి.కె.జయలక్ష్మి, సృష్టి అభినయ క్లబ్ సంయుక్త నేతృత్వంలో విద్యార్థులకు మాతృభాషపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఏయూ సమాచారమ్

గాంధేయ విలువలతో సుస్థిర ఆర్థికాభివృద్ధి సాధన


రోషిణికి గాంధీజీ పుస్తకాలను బహూకరిస్తున్న చల్లా రామకృష్ణ

ఏయూ క్యాంపస్: సుస్థిర ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధి సాధనకు గాంధేయ విలువలు, విధానాలు అవసరమని విశాఖపట్నం స్పెషల్ ఎకనామిక్ జోన్ డెవలప్‌మెంట్ కమిషనర్ రోషిణి అపరంజి కొరటి అన్నారు. బుధవారం ఆంధ్రా యూనివర్సిటీ గాంధీయన్ స్టడీస్ సెంటర్‌ను ఆమె సందర్శించారు. సాంఘిక సంక్షేమంపై గాంధేయ ఆలోచనలు ఆమోదించిన స్వదేశీ మార్కెట్‌లు సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని రోషిణి చెప్పారు. సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చల్లా రామకృష్ణ గాంధీజీ పుస్తకాలను ఆమెకు బహూకరించారు. కేంద్రం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ కృష్ణవీర్ అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ లీడర్స్‌గా ఎదగాలి


నవీందర్‌ను అభినందిస్తున్న వీసీ ప్రసాదరెడ్డి

ఏయూ క్యాంపస్: యువతరం గ్లోబల్ లీడర్స్‌గా ఎదగాలని లండన్‌కు చెందిన మేనేజ్‌మెంట్ నిపుణుడు నవీందర్ ఆకాంక్షించారు. బుధవారం ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబీఏ విద్యార్థులను ఉద్దేశించి కన్సల్టింగ్ సర్వీసెస్‌కు అవసరమైన నైపుణ్యాలపై ఆయన ప్రత్యేక అతిథి ప్రసంగం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా విభిన్న దేశాలలో తాను అందిస్తున్న కన్సల్టింగ్ సేవలు, విధి విధానాలు, పనితీరు, ప్రగతి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సాధారణ మేనేజ్‌మెంట్ నైపుణ్యాలతో పాటు, ఐటీ ఆధారిత సేవలు, ఆర్థిక సేవలు అందించే అంశాలపై కార్యాచరణ రూపొందించుకుని పని చేయడంపై వివరించారు. ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు ఉందన్నారు. ఏయూ జియోఫిజిక్స్ ఆచార్యుడు జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ చేసిన నవీందర్ కప్లిష్ ఏయూ విద్యార్థులకు పలు అంశాల్లో దిశా నిర్దేశం చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డిని నవీందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఏయూ విద్యార్థులకు నూతన జ్ఞానాన్ని అందించే దిశగా సహకారం అందించాలని వీసీ కోరారు. వర్సిటీతో కలసి పని చేయాలని సూచించారు. వర్సిటీ తరపున నవీందర్‌ను సత్కరించారు.

ఎన్ఎస్ఎన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

సీతమ్మధార: విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మొదటి మేయర్‌గా ఎన్ఎస్ఎన్ రెడ్డి అందించిన సేవలు చిరస్మరణీయమని వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, న్యాయవాది సత్తి సుబ్బారెడ్డి, వేమన సంక్షేమ సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

దివంగత మాజీ మేయర్ ఎన్ఎస్ఎన్ రెడ్డి 93వ జయంతి సందర్భంగా జీవీఎంసీ కార్యాలయం ఎదురుగా గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, అంజలి ఘటించారు. కార్యక్రమంలో కర్రి రామారెడ్డి, నీలాపు రమణారెడ్డి, దల్లి రామకృష్ణారెడ్డి, బాకి శ్యామ్‌కుమార్‌రెడ్డి, సంజీవరెడ్డి, సాడి కేశవరెడ్డి, మరడా శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విరబూసిన రాఖీ, కాక్టస్ పుష్పాలు


కాక్టస్ పుష్పం


రాఖీ పుష్పం

ఏయూ క్యాంపస్: ప్రకృతి ఉద్యానవనంలో అరుదైన పుష్పాలు విరబూశాయి. ఎడారి ప్రాంతాలలో కనిపించే కాక్టస్ జాతికి చెందిన పుష్పం పెదవాల్తేరులోని జీవ వైవిధ్య ఉద్యాన వనంలో కనువిందు చేసింది. ఆస్ట్రోఫైటమ్ ఆస్టెరియాస్ జాతికి చెందిన సేర్చిన్ కాక్టస్ మొక్క తెల్లని రేకలతో ఎంతో అందంగా కనిపిస్తోంది. అలాగే తీగజాతిలో కనువిందు చేసే పాసిఫ్లోరేసియా కుటుంబానికి చెందిన పర్పుల్ ఫ్యాషన్ ఫ్లవర్‌లు విరబూశాయి. వీటిని రాఖీ ఫ్లవర్‌గా, ఫ్రెండ్‌షిప్ ఫ్లవర్‌గా, మేపాస్ ఫ్లవర్‌గా వివిధ పేర్లతో పిలుస్తారు. ఈ పుష్పాలు జీవ వైవిధ్య ఉద్యానవనంలో సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి.